# బి.ఎస్.ఎన్.ఎల్. యూనియన్ల ఐక్యవేదిక

## బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్
## నేషనల్ యూనియన్ ఆఫ్ బిఎస్ఎన్ఎల్ వర్కర్స్ (ఎఫ్ఎన్టిఓ)
## బిఎస్ఎన్ఎల్ వర్కర్స్ రాష్ట్రీయ యూనియన్
## టెలికం ఎంప్లాయీస్ ప్రోగ్రెసివ్ యూనియన్
## ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ టెలికం ఎంప్లాయీస్ యూనియన్

## ఐదు ప్రమోషన్లు

గౌరవనీయులైన కమ్యూనికేషన్స్ & ఐటి శాఖ మంత్రిగారు జోక్యం చేసుకున్నందున 3.6.2008 నుండి జరగాల్సిన నిరవధిక నిరాహారదీక్ష కార్యక్రమం వాయిదా పడింది.

ఐదు ప్రమోషన్స్ సమస్యపై చర్చించేందుకు గౌరవనీయులైన కమ్యూనికేషన్స్ & ఐ.టి. మంత్రి శ్రీ రాజా 29.5.2008న ఒక సమావేశం ఏర్పాటు చేశారు. బిఎస్ఎన్ఎల్ యూనియన్ల ఐక్యవేదిక ప్రతినిధులు, బిఎస్ఎన్ఎల్ సిఎండి, డైరెక్టర్ (హెచ్ఆర్డి), డైరెక్టర్ (ఫైనాన్స్) తదితర బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు ఉన్నతస్థాయి ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. డిఓటి తరపున డిఓటి సెక్రటరీ శ్రీ సిద్ధార్థ బెహురా, మెంబర్ (ఫైనాన్స్) శ్రీ అశోక్ పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు ప్రతినిధులు అన్నారు. 50 శాతం డిఏ మెర్జర్‌కు రూ. 1000 కోట్లు ఖర్చు అవుతుందని, ఐదు ప్రమోషన్స్ అమలుచేస్తే మరో రూ. 600 కోట్లు ఖర్చు అవుతుందని, దీనికి తోడు వేతన సవరణకు మరింత భారీగా ఖర్చు చేయాల్సి వస్తుందని అన్నారు. బిఎస్ఎన్ఎల్ నికర లాభం తీవ్రంగా తగ్గినందున ఇంత భారీ ఖర్చును భరించగలిగే స్థితిలో బిఎస్ఎన్ఎల్ లేదన్నారు. ఎగ్జిక్యూటివ్స్‌కు కొత్త పే స్కేల్సు ఏ విధంగా వుంటాయో తెలియకుండా నాన్-ఎగ్జిక్యూటివ్స్‌కు ఐదు ప్రమోషన్స్ ఇచ్చే విషయంలో నిర్ణయం తీసుకోలేమని అన్నారు. ఎగ్జిక్యూటివ్స్ పే రివిజన్‌కు సంబంధించి పే రివ్యూ కమిటీ సిఫార్సులు వెలువడితేనే ఎగ్జిక్యూటివ్స్ రివైజ్డ్ పే స్కేల్సు ఏ విధంగా ఉండేదీ తెలుస్తుందని అన్నారు (ఈ పే రివ్యూ కమిటీ రిపోర్టు 31.5.2008న వెలువడింది).

మేనేజ్‌మెంట్ వాదనలు విన్న తరువాత మంత్రిగారు స్పందించారు. 50 శాతం డి.ఎ. మెర్జర్‌పై ఆర్డరును విడుదల చేయటంలో జాప్యం జరగకూడదని అన్నారు.

ఐక్యవేదిక యూనియన్ల ప్రతినిధులు మేనేజిమెంటు వాదనలను సమర్థవంతంగా త్రిప్పికొట్టారు. మేనేజిమెంటు చెప్పే లెక్కలు సరైనవి కావని, అతిగా చిత్రీకరించారని అన్నారు. ప్రమోషన్ పాలసీకి సంబంధించిన ప్రాథమిక అంశాల విషయంలో ఎగ్జిక్యూటివ్స్-నాన్ ఎగ్జిక్యూటివ్స్ మధ్య మేనేజిమెంటు వివక్షతను ప్రదర్శిస్తున్నదని అన్నారు.

ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత గౌరవనీయ కమ్యూనికేషన్ల మంత్రి ఈ క్రింది ఆదేశాలిచ్చారు.

1) ప్రమోషన్స్ విషయంలో ఎగ్జిక్యూటివ్స్-నాన్ ఎగ్జిక్యూటివ్స్ మధ్య వివక్షత ఉండకూడదు.

2) ఎగ్జిక్యూటివ్స్ పే కమిటీ రిపోర్టు వెలువడిన తేదీ నుండి 3 నెలలలోగా నాన్ ఎగ్జిక్యూటివ్స్ ప్రమోషన్ పాలసీని తప్పనిసరిగా ఫైనలైజ్ చేయాలి.

ప్రైవేటు టెలికం కంపెనీల కన్నా 3 నెలల ముందే బిఎస్ఎన్ఎల్‌కు 3జి స్పెక్ట్రమ్ ఎలాట్ చేస్తామని ఈ సమావేశంలో మంత్రిగారు అన్నారు.

ఈ చర్చల సందర్భంగా డిఓటి సెక్రటరీ, బిఎస్ఎన్ఎల్‌కు నవరత్న హోదా ఇచ్చే విషయంపై నిర్ణయించేందుకు **3.6.2008**లోగా 'ఎపెక్స్ బాడీ' సమావేశం జరుగుతుందని అన్నారు. షేర్ మార్కెట్లో బిఎస్ఎన్ఎల్ లిస్టింగ్ కనుక జరిగితే 'నవరత్న హోదా' సాధించేందుకు అది ఉపయోగపడుతుందని, కాబట్టి లిస్టింగ్‌కు యూనియన్లు అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. కానీ బిఎస్ఎన్ఎల్ యూనియన్ల ఐక్యవేదిక ఇందుకు అంగీకరించలేదు.

అనంతరం ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ సమావేశం **29.5.2008** సాయంత్రం జరిగింది. ఈ పరిణామాలపై సమీక్షించింది. మంత్రిగారి జోక్యం మంచి పరిణామమని, ఐదు ప్రమోషన్ల సమస్య పరిష్కారానికి ఉపయోగపడుతుందని సమావేశం భావించింది. బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటుకు మంత్రిగారు గట్టిగా ఇచ్చిన ఆదేశాన్ని దృష్టిలో వుంచుకొని **3.6.2008** నుండి ప్రారంభం కావాల్సిన నిరవధిక నిరాహారదీక్ష కార్యక్రమాన్ని వాయిదా వేయాలని నిర్ణయించింది.

ఐదు ప్రమోషన్స్ విషయంలో ఈ అనుకూల పరిణామం సాధించినందుకు యునైటెడ్ ఫోరం యూనియన్ల సభ్యులను, నాయకులను యునైటెడ్ ఫోరం అభినందిస్తున్నది. ఐడిఏ మెర్జర్ విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభనని తొలగించేందుకు దేశవ్యాపితంగా అద్భుతంగా పోరాడిన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులను, అధికారులను, జాయింట్ ఫోరంను అభినందిస్తున్నాము.

భవదీయులు

సం/-
**వి.ఏ.ఎన్. నంబూదిరి**
జనరల్ సెక్రటరీ
బి.యస్.యన్.యల్.ఇ.యు.

సం/-
**కె. వల్లినాయగం**
జనరల్ సెక్రటరీ
ఎన్.యు.బి.ఎస్.ఎన్.ఎల్.డబ్ల్యు-ఎఫ్.ఎన్.టి.ఓ

సం/-
**వి. సుబ్బురామన్**
జనరల్ సెక్రటరీ
టి.ఇ.పి.యు

సం/-
**రాజ్‌కిషోర్**
జనరల్ సెక్రటరీ
బి.యస్.యన్.యల్.డబ్ల్యు.ఆర్.యు.

సం/-
**ఏ.డి. పాటిల్**
జనరల్ సెక్రటరీ
ఏ.ఐ.బి.సి.టి.ఇ.ఎస్.

# డిజిన్వెస్ట్‌మెంట్ మరియు విఆర్‌ఎస్‌లకు యూనియన్లు అంగీకరించలేదు

## పత్రికలలో వచ్చిన వార్తలను ఖండిస్తూ కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ ఎ. రాజాగారికి జాయింట్ ఫోరం & యునైటెడ్ ఫోరం కన్వీనర్ కా॥ నంబూదిరి 1.6.2008న రాసిన లేఖ

గౌరవనీయులైన కమ్యూనికేషన్స్ & ఐటి శాఖ మంత్రి

శ్రీ ఎ. రాజాగారికి,

**29.5.2008**న సంచార్‌భవన్, న్యూ ఢిల్లీలో గౌరవనీయులైన కమ్యూనికేషన్స్ & ఐటి శాఖ మంత్రిగారి సమక్షంలో బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటుతో బిఎస్ఎన్ఎల్ యూనియన్ల యునైటెడ్ ఫోరం నాయకుల సమావేశం జరిగింది. డిఓటి సెక్రటరీ, టెలికం కమీషన్ మెంబర్ (ఫైనాన్స్) కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం ఉద్దేశం బిఎస్ఎన్ఎల్ నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల ప్రమోషన్ పాలసీపై చర్చించటం. మేనేజిమెంటు ప్రతినిధులు, మరియు యూనియన్ ప్రతినిధులు చెప్పింది విన్న తరువాత, బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటుకు గౌరవనీయులైన కమ్యూనికేషన్స్ & ఐటి శాఖ మంత్రిగారు ప్రమోషన్ పాలసీకి సంబంధించి కొన్ని ఆదేశాలు ఇచ్చారు.

సమావేశం చివరలో డిఓటి సెక్రటరీగారు, షేర్ మార్కెట్లో బిఎస్ఎన్ఎల్ లిస్టింగ్ జరిగితే బిఎస్ఎన్ఎల్‌కు నవరత్న హోదా లభిస్తుందని, కాబట్టి యూనియన్ ప్రతినిధులు అందుకు అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. బిఎస్ఎన్ఎల్ సిఎండిగారు ముంబయి, ఢిల్లీ సిటిఓ (సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసు)లలో సిబ్బంది సర్‌ప్లస్‌గా ఉన్నారని, దీనిని పరిష్కరించేందుకు విఆర్ఎస్‌కు అంగీకరించాలని యూనియన్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. యూనియన్ల ప్రతినిధులు బిఎస్ఎన్ఎల్ లిస్టింగ్ మరియు విఆర్ఎస్ ప్రతిపాదనలు రెండింటినీ స్పష్టంగా తిరస్కరించారు.

కానీ **30.5.2008**న కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వెబ్‌సైట్ ద్వారా ఒక ప్రకటనను జారీ చేసింది. బిఎస్ఎన్ఎల్ యూనియన్ల నాయకులు బిఎస్ఎన్ఎల్ లిస్టింగ్ ప్రతిపాదనపై **3.6.2008**లోగా సానుకూలంగా స్పందించేందుకు అంగీకరించారని, సిటిఓలలో సర్‌ప్లస్‌గా ఉన్న సిబ్బందికి విఆర్ఎస్ అమలు జరిగేందుకు అంగీకరించారని ఈ ప్రకటనలో వుంది.

కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఈ ప్రకటన వాస్తవానికి చాలా దూరంగా ఉన్నది. గౌరవనీయులైన కమ్యూనికేషన్స్ & ఐటి శాఖ మంత్రిగారి సమక్షంలో **29.5.2008**న జరిగిన సమావేశంలో యూనియన్ల ప్రతినిధులు బిఎస్ఎన్ఎల్ లిస్టింగ్‌కు గాని, విఆర్ఎస్‌కుగాని అంగీకరించలేదు. **31.5.2008**న జరిగిన బిఎస్ఎన్ఎల్ యూనియన్ల జాయింట్ ఫోరం అత్యవసర సమావేశం, బిఎస్ఎన్ఎల్ లిస్టింగ్ మరియు విఆర్ఎస్ ప్రతిపాదనలను ఖండిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానం కాపీని ఈ లేఖకు జతచేసి పంపిస్తున్నాము. కాబట్టి, వాస్తవంగా జరిగిందేమిటో తెలియజేసేందుకు తగినచర్య తీసుకోవాలని మిమ్ములను కోరుతున్నాము.

ధన్యవాదాలతో...

భవదీయుడు

సం/-

**వి.ఎ.ఎన్. నంబూదిరి**

కన్వీనర్

బి.యస్.యన్.యల్. యూనియన్ల యునైటెడ్ ఫోరం & జాయింట్ ఫోరం

# బిఎస్ఎన్ఎల్ ఎగ్జిక్యూటివ్/నాన్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ల/యూనియన్ల జాయింట్ ఫోరం 31.5.2008న జరిగిన సమావేశంలో ఆమోదించిన తీర్మానం

బిఎస్ఎన్ఎల్ ఎగ్జిక్యూటివ్/నాన్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ల/యూనియన్ల జాయింటు ఫోరం అత్యవసర సమావేశం 31.5.2008న జాయింట్ ఫోరం ఛైర్మన్ శ్రీ కె. వల్లినాయగం అధ్యక్షతన జరిగింది. బిఎస్ఎన్ఎల్ యూనియన్ల బిఎస్ఎన్ఎల్ లిస్టింగ్‌కు, విఆర్ఎస్‌కు యూనియన్లు అంగీకరించాయని, పత్రికలలో 30.5.2008న వచ్చిన అవాస్తవ వార్త పట్ల ఈ సమావేశం తన నిరసనను ఏకగ్రీవంగా తెలియజేసింది. బిఎస్ఎన్ఎల్ లిస్టింగ్ మరియు విఆర్ఎస్ ప్రతిపాదనలను సమావేశం తీవ్రంగా ఖండించింది.

ఈ సమస్యలపై చర్చించేందుకు గౌరవనీయులైన కమ్యూనికేషన్స్ మంత్రి, డిఓటి సెక్రటరీ మరియు బిఎస్ఎన్ఎల్ సిఎండిలు జాయింట్ ఫోరం నాయకులను వెంటనే ఆహ్వానించాలని జాయింట్ ఫోరం సమావేశం విజ్ఞప్తి చేసింది.

| | |
|---|---|
| సం/- | సం/- |
| **వి.ఎ.ఎన్. నంబూదిరి** | **కె. వల్లినాయగం** |
| కన్వీనర్ | ఛైర్మన్ |

**బిఎస్ఎన్ఎల్ ఎగ్జిక్యూటివ్ / నాన్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ల / యూనియన్ల జాయింట్ ఫోరం**